## నల్ల చెరువు ప్రారంభోత్సవంలో

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

### -పుష్పగుచ్ఛం అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 10(ప్రజా జ్యోతి ) కూకట్పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP






# నల్లగండ్ల గోపన్ పల్లి లో..

# అక్రమ నిర్మాణాలు

### -టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు...

శేరిలింగంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.కొందరు స్థానికులు అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్వయంగా వెళ్లి సంబంధిత అధికారికి ఫిర్యాదు చేసినా కూడా వారు ఏమీ పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు.అధికారులు నిర్వర్తిస్తున్న వారి ఉద్యోగానికి న్యాయం చేయడం లేదని, ప్రజలు చేసిన ఫిర్యాదులు మాత్రం చెత్తబుట్టలో పడేస్తున్నారని స్థానికులు అంటున్నారు.గచ్చిబౌలి డివిజన్ లో నల్లగండ్ల గోపన్ పల్లి లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు.ఇట్టి అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా

వివరాలు6లో..

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వామ్యం కావాలి

- తలకొండపల్లిలో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేస్తాం.
- అందరికీ ఒకే విద్య అందించేందుకే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేస్తున్నాం
- తలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తా
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి...



# ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.13.00 కోట్ల నిధులు మంజూరు





# ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అధికారులతో సమీక్ష

# మహిళలు కలలు కనడమే కాదు నిజం చేయాలనే ధైర్యంతో ముందుకెళ్తున్నారు

**-సుస్పష్టం చేసిన తెలంగాణ మహిళల అనుభవాలు**

**-షి అండ్ వి వ్యవస్థాపకులు డైరెక్టర్ డాక్టర్ కృతి పటేల్**

**శంషాబాద్ మండలం బూర్జు గడ్డ తాండ మాణిక్య నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**




**రాజేంద్రనగర్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** మహిళలు కలలు కనడమే కాదు నిజం చేయాలనే ధైర్యంతో ముందుకెళ్తున్నారని షి అండ్ వి వ్యవస్థాపకులు డైరెక్టర్ డాక్టర్ కృతి పటేల్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బూర్జు గడ్డ తాండ మాణిక్య నగర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ధైర్యంగా కలలు కంటే స్థిరమైన జీవనోపాధి మార్గాలు ఎలా ఏర్పరుచుకోవచ్చో తెలంగాణ మహిళలు తమ అనుభవాలతో వివరించారు. మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలు, సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు షీ అండ్ వీ – వుమెన్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ఫౌండేషన్, అమెజాన్ ఇండియా కలిసి 'డేర్ టు డ్రీమ్' పేరిట కార్యక్రమం నిర్వహించాయి. ఈ వేడుకకు మహిళా పారిశ్రామికవేత్తలు, సమాజ నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. మహిళా దినోత్సవం 2026 సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల జీవనోపాధి బలోపేతం లక్ష్యంగా షీ అండ్ వీ అమలుచేస్తున్న సంయుక్త సామాజిక వ్యాపార కార్యక్రమం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కూడా ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. అమెజాన్ ఇండియా సమాజ అనుసంధాన కార్యక్రమంలో భాగంగా ఈ పారిశ్రామిక కార్యక్రమానికి మద్దతు అందించింది. హైదరాబాద్‌లో అమెజాన్ కార్యకలాపాలు కొనసాగుతున్న ప్రాంతాల చుట్టుపక్కల సమాజాల్లో మహిళల ఆరోగ్యం, జీవనోపాధి అవకాశాల మెరుగుదలపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన, స్థానిక స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాల ద్వారా పన్నెండు గ్రామపంచాయతీలలోని మహిళలు, బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షీ అండ్ వీ వ్యవస్థాపకురాలు డైరెక్టర్ డా. కృతి పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సరైన మార్గదర్శనం, శిక్షణ, మెంటారింగ్, కోచింగ్ అందితే ప్రతి వ్యక్తి పారిశ్రామికవేత్తగా ఎదగగలరని ఇక్కడి మహిళలు నిరూపిస్తున్నారని చెప్పారు. పరిసర గ్రామాల నుంచి 350 మందికి పైగా మహిళలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన ఉదాహరణలు 'డేర్ టు డ్రీమ్' భావనకు నిదర్శనమని తెలిపారు. వారు కలలు కనడమే కాదు, ఆ కలలను నిజం చేయాలనే ధైర్యం కూడా చూపుతున్నారని వివరించారు. అమెజాన్ ఇండియాలో ఏఎంజడ్ఎల్ ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ సలీం రఫిక్ మెమన్ మాట్లాడుతూ మహిళల జీవితం, జీవనోపాధిలో మార్పు తీసుకురావటం అమెజాన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని చెప్పారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు భారతదేశంలోని 'వికసిత భారత్ 2047' దిశలో అమెజాన్ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని వివరించారు. తెలంగాణ మహిళలు మహిళా వ్యాపార నమూనాల విస్తరణకు దిశా నిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రయత్న శానిటరీ న్యాప్కిన్ల తయారీ తొలి యూనిట్ శంషాబాద్ మండలంలో ప్రారంభమైంది. అక్కడి విజయంతో ఇతర రాష్ట్రాల్లో మరో నాలుగు యూనిట్లు ప్రారంభించేందుకు ప్రేరణ లభించిందని తెలిపారు. ఈ వేడుకకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. చర్చలు, వర్క్‌షాప్‌లు, మహిళా లబ్ధిదారులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం లాంటివి ఇక్కడ ఉన్నాయి. వినోద కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. ంఈ కార్యక్రమంలో అమెజాన్ సంస్థ నిర్వాహకులు, శంషాబాద్ మండలంలోని మహిళా సమైక్య అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఓల్డ్ బోయినపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- వేడుకలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



**బోయినపల్లి, మార్చి 10.(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి, అస్మత్‌పేట్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాళ్లు మరియు మహిళా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. స్త్రీ లేనిదే జననమే లేదని, భూదేవి వంటి ఓర్పు కలిగిన స్త్రీమూర్తికి మనం ఎంత ఇచ్చినా కూడా ఆమె రుణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. మహిళలు తమ లక్ష్యాలను సాధిస్తూ సమాజంలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, గడ్డం నర్సింగ్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, అలాగే దుర్గా, ఉమారాణి, అనురాధ, స్వరూప గౌడ్, ఉదయ్ రాణి, సరోజ, శాలిని, రోజా, సంతోషి, హఫీజ్, కార్తూన్, కమల, పద్మలత, వరలక్ష్మి, సుమలత, కవిత, దేవి, శ్రీలక్ష్మి, పుష్ప, రాజ్‌కుమారి, రాధిక, దేవాబాయి, కొండమ్మ, పద్మ, స్వరూప, అర్చన, మరియమ్మ, లతా తదితర మహిళలు పాల్గొన్నారు.

# ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అధికారులతో సమీక్ష

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**బోయిన్‌పల్లి, మార్చి 10.(ప్రజా జ్యోతి):** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం కావడానికి, అలాగే మోండా డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మోండా డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. 99 రోజులలో డివిజన్‌లో 100 శాతం వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, నాలాలు, డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయాలని, పార్కులను అభివృద్ధి చేసి ప్రతి పార్కులో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు అవసరమైన అంచనాలు సిద్ధం చేసి సమర్పిస్తే ప్రభుత్వం నుంచి కావాల్సిన నిధులను తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అధికారులు లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బోయిన్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్, ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, శానిటేషన్ విభాగం సందీప్, మేనేజర్ హరిత తదితరులు పాల్గొన్నారు.



# రాయల్ ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనులపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలన



**అల్వాల్ మార్చ్10 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం పరిధిలోని రాయల్ ఎన్‌క్లేవ్ రోడ్ నం. 8లో నివాసితుల అభ్యర్థన మేరకు మాజీ కార్పొరేటర్, 190 మరియు 191 డివిజన్ల ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ ప్రాంతాన్ని సందర్శించి యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్) పనులను పరిశీలించారు. ధర్మా రెడ్డి కాలనీ నుండి రాయల్ ఎన్‌క్లేవ్ వరకు యూజీడీ లైన్ ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో, ఈ ప్రాంతంలో ఇప్పటికే రోడ్డు పనులు మంజూరు కావడంతో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా ఎంఎంసీ ఇంజినీర్లు మరియు వాటర్ బోర్డు మేనేజర్ సుజయ్‌తో సమన్వయం చేస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. యూజీడీ పనులు మరియు రోడ్డు పనులు సమర్థవంతంగా, త్వరితగతిన పూర్తి కావడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నివాసితులు సాయినాథ్ గౌడ్, బాషా, విరేందర్, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, చౌదరి, ఆదిత్య రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు. ఈరోజు మల్లెపల్లిలాజులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గౌరవ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారికి సన్మానించిన టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్. ప్రిన్సిపాల్ ఇ. శైలజ. మల్లేష్ శ్రీనివాస్ స్వప్న సాంబ శ్రీనివాస్. మల్లికార్జున యాదవ్. సంధ్యారాణి. తదితరులు పాల్గొన్నారు

# మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రీబాయి ఫూలే

**- మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, మార్చి 10 (ప్రజా జ్యోతి):** మహిళా విద్యకు పునాది వేసి సమాజంలో మహిళల సాధికారతకు మార్గం చూపిన మహనీయురాలు సావిత్రీబాయి ఫూలే అని చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. సావిత్రీబాయి ఫూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఆమె విగ్రహానికి జిల్లా నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు చదువుతో ముందుకు రావాలని ప్రోత్సహించిన మహనీయురాలు సావిత్రీబాయి ఫూలే అని పేర్కొన్నారు. మహిళా విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు వెంకటేష్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, పిసరి శ్రీకాంత్, అల్లాడ అభిషేకర్, గణేశ్, జై సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్ రామాలయం జంక్షన్ వద్ద వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

**- మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్ మార్చ్10 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ ఓల్డ్ అల్వాల్‌లోని రామాలయం జంక్షన్ వద్ద అధిక వేగంతో వెళ్తున్న వాహనాల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేయడంతో, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఆ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించారు. పరిస్థితిని పరిశీలించి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రజల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమని భావించి, తన స్వంత ఖర్చులతో అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. ఈ చర్యతో వాహనాల వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలను నివారించి, పాదచారులు మరియు ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ప్రశాంత్, సాయి, పులి, లింగారెడ్డి, లడ్డూ, దోలి రమేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు శాంతి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్**





**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులను శుభ్రపరిచారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు కుమ్మరి గోపాల్, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, గోటూరి మల్లేశ్వరి హనుమంత, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ, బుడ్డనోళ్ల కుమార్, గజ్జల యాదయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుమిత్రదేవి 76వ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం అన్నదానం**

**కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్**



**బోయిన్‌పల్లి, మార్చి 10.(ప్రజా జ్యోతి):** ప్రముఖ సంఘ సేవకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధి ఎస్.వి. పృథ్వీనాథ్ సతీమణి సుమిత్రదేవి 76వ జయంతి సందర్భంగా బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం వద్ద కుటుంబ సభ్యులు మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పృథ్వీనాథ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు, దాతలు తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇలాంటి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనిల్, సునీల్, అనితతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్, పుట్టి నర్సింహ, శ్రీకాంత్, రామరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు 25% సీట్లు ఇవ్వాలి

**- పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్**

**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు చేవెళ్ల ఆర్డీఓకు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం 6--14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఉచిత, నిర్బంధ విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21-ఏ ప్రకారం విద్య ప్రాథమిక హక్కు అయినప్పటికీ ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన 25 శాతం సీట్లను సరైన విధంగా అమలు చేయడం లేదని అన్నారు. వచ్చే 2026--27 విద్యా




సంవత్సరానికి ముందు ఈ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, సహాయ కార్యదర్శి న్యాలట అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతికి నేతలు**

**- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసిన వాళ్ళ అర్పించారు**

**రాజేంద్రనగర్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఆదర్శవంతంగా అడుగులు ముందుకు వేసి నేటి ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శకంగా నిలిచారని ప్రశంసించారు. తన భర్త జ్యోతిబాపూలే అడుగుజాడల్లో



నడుస్తూ ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను పరిచయం చేసిన మహోన్నత మహిళ అని ఆమెను ప్రశంసించారు. ఉపాధ్యాయురాలిగా, సంఘసంస్కర్తగా ఆనాటి బాలికలకు, అణగారిన వర్గాలకు ఆమె చేసిన సేవలు అపూర్వమని కొనియాడారు.

# వడ్డెరల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

**జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్**

**ప్రగతి నగర్ నుండి బాచుపల్లి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ**

**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**కుత్బుల్లాపూర్ మార్చి 10(ప్రజా జ్యోతి )** కులం పేరుతో వడ్డెరలను దూషించడం అత్యంత హేయమైన చర్య అని, ఇటువంటి కుల అహంకారపూరిత విమర్శలను ఏమాత్రం సహించేది లేదని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రగతి నగర్‌కు చెందిన వడ్డెర కులస్తుడు ఉప్పు జస్వంత్‌ను రాములు నాయక్ అనే వ్యక్తి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ, కులం పేరుతో కించపరచడంపై వడ్డెర సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం ప్రగతి నగర్ నుండి వందలాది మంది వడ్డెర కులస్తులు, సంఘం నాయకులు భారీ ర్యాలీగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళిన అనంతరం, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ సతీష్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వడ్డెర కులస్తులకు ఎక్కడ అన్యాయం జరిగినా, వారు ఏ మూలన ఇబ్బందుల్లో ఉన్నా జాతీయ వడ్డెర సంఘం ముందుండి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కష్టపడి జీవించే వడ్డెర బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించే ప్రసక్తే లేదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో బతికే హక్కు ఉందని, ఒకరిని తక్కువ చేసి మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ప్రగతి నగర్ వాసి ఉప్పు జస్వంత్‌ను దూషించిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, పీట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ వడ్డెర సంఘం యువజన అధ్యక్షులు భరత్, జాతీయ కార్యదర్శి పల్లె కృష్ణ, కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నాయకులు లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బోదాస్ రవి, జాతీయ నాయకులు తన్నీరు వెంకట్రావు, షణ్ముఖ రాజు, దండుగుల స్వామి, స్థానిక వడ్డెర సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల మార్చి 10 (ప్రజా జ్యోతి):** పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి కార్యాచరణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కురువ మంగమ్మ మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా స్వచ్ఛతను పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, నాయకులు, మోహన్ రెడ్డి, అరుణ్, మహేందర్, మాజీ ప్రజాప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఉమెన్ రైస్ చైర్మన్ హరి ప్రకాష్

**అల్వాల్ మార్చ్10 (ప్రజా జ్యోతి)** ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ బీసీ ఉమెన్ రైస్ చైర్మన్ హరి ప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన ప్రత్యేకమైన శైలితో ఎన్నో మధురమైన గీతాలను అందించి ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆర్. పి. పట్నాయక్ సేవలను హరి ప్రకాష్ కొనియాడారు. ఆయన అందించిన సంగీతం ఎన్నో సినిమాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని, యువతతో పాటు సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునే విధంగా ఆయన సంగీత ప్రయాణం కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్. పి. పట్నాయక్ భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన సంగీత సృష్టులతో తెలుగు సినీ పరిశ్రమకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హరి ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కళాజీవితంలో మరింత విజయాలు సాధించి, సంగీత ప్రపంచంలో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ స్నేహపూర్వక సమావేశంలో ఇద్దరూ కొంతసేపు ఆప్యాయంగా మాట్లాడుకొని పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆర్. పి. పట్నాయక్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని హరి ప్రకాష్ తెలిపారు.



# జర్నలిస్టులపై దాడి అమానుషం

### - నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
### - టిడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల అధ్యక్షుడు రాజు

**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ వర్కింగ్ జర్నలిస్టులు శివగల్ల శేఖర్, నరేగూడ నరేందర్‌లపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు చేగూరి రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. దాడికి గురైన జర్నలిస్టులకు టిడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తూ, నిందితులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని రాజు స్పష్టం చేశారు.



# చైల్డ్ వికాస్ ఫౌండేషన్ హైదరాబాద్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్ మార్చ్ 10 ప్రజా జ్యోతి** ట్రస్టీ పుష్ప రెడ్డి మార్గదర్శకత్వంలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ (సీవీఫ్ ) హైదరాబాద్ బ్రాంచ్ ఉప్పల్‌లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ రమేష్ దండు టీమ్ లీడర్లు అలివేలు ఎస్. మమత, కె. లక్ష్మి, పి. స్వప్న నాయకత్వం వహించారుముఖ్య అతిథి పుష్ప రెడ్డి సమాజం పట్ల ఫౌండేషన్ యొక్క అంకితభావాన్ని హైలైట్ చేశారు, పేద పిల్లలకు ఆరోగ్యం, విద్య మరియు పోషకాహారం అత్యంత ప్రాధాన్యత అని నొక్కిచెప్పారు. మహిళా సాధికారత పట్ల సీవీఫ్ యొక్కనిబద్ధతను కూడా ఆమె పునరుద్ఘాటించారు. విశిష్ట అతిథులురజిత పరమేశ్వర్ రెడ్డి (మాజీ కార్పొరేటర్, 10వ డివిజన్)గీత బన్నాల ప్రవీణ్ ముధిరాజ్ (మాజీ కార్పొరేటర్, 7వ డివిజన్)డాక్టర్ వి. శ్యామల (అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్) ఆమె స్ఫూర్తిదాయకంగా మహిళలు సవాళ్లను అధిగమించడానికి ప్రోత్సహించే శక్తివంతమైన ప్రసంగం చేశారు, ఆమె సొంత పతకాలు సర్టిఫికెట్లను ప్రదర్శించారు. డాక్టర్ ఆనంద గ్లోరీ (సుప్రీంకోర్టు న్యాయవాది) డాక్టర్ శ్యామల (రచయిత, పరిశోధకురాలు మరియు సామాజిక కార్యకర్త)బి. సుజాత (శ్రద్ధ అనాథాశ్రమ వ్యవస్థాపకురాలు, వ్యాఖ్యాత మరియు కార్యకర్త), మహిళలు ఏదైనా సాధించగలరని నిరూపించే తన ప్రయాణాన్ని పంచుకోవడం ద్వారా ప్రేక్షకులను ప్రేరేపించారు ఎం. నాగలక్ష్మి (కరస్పాండెంట్, గీతాంజలి జూనియర్ డిగ్రీ మహిళా కళాశాల) ఫౌండేషన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన మహిళలకు టైలరింగ్ సర్టిఫికెట్ల పంపిణీ ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం. ప్రతి రంగంలోనూ అభివృద్ధి కోసం కృషి చేయాలని వక్తలు సమిష్టిగా మహిళలను కోరారు. వేడుకను విజయవంతం చేసినందుకు రమేష్ దండు అతిథులకు పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.

## మాదకద్రవ్యాల నిర్మూలన ఆన్లైన్ బెట్టింగ్ రాష్‌డ్రైవింగ్ పలు అంశాలపై కళాకారుల బృందం అవగాహన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మార్చి 10(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీ గూడలో మాదకద్రవ్యాల నిర్మూలన, ఆన్లైన్ బెట్టింగ్, రాష్ డ్రైవింగ్ పలు అంశాల పైన సారథి కళాకారుల బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సారథి కళాకారులు పాటలు పాడుతూ దేశానికి యువత వెన్నెముక లాంటివారనీ ఆన్లైన్ మోసాలకు మరియు మాదకద్రవ్యాల బారినపడి తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని,బైక్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకొని రోడ్డు సూచికలను పాటించాలని తమ ఆటపాటలతోని బస్తిలోని యువతి యువకులకు మరియు బస్తీ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు మా పల్లె శంకర్, దండేపల్లి శ్రీనివాస్, నగేష్,అర్జున్ రావు, సంజీవ్, బాలు, డప్పు బాబు, సృజన్, నరేష్, స్వర్ణ,శాంతి శోభ, జ్యోతి, వీణ, స్పందన, సోనీ, పాల్గొన్నారు.

## కుషాయిగూడ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 10(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కుషాయిగూడ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ రెణుక ఎల్లమ్మ తల్లి దర్శించుకున్నారు..... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక గౌడ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు...

## నల్ల చెరువు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం -- పుష్పగుచ్ఛం అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 10(ప్రజా జ్యోతి )** కూకట్పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

## పాపిరెడ్డి నగర్ లో కులసంఘం పేరుతో రోడ్డును కబ్జా చేసి అక్రమ నిర్మాణం

### అడ్డుకోవాలంటూ డీసీ కి వెల్ఫేర్ సభ్యుల ఫిర్యాదు



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కూకట్ పల్లి మండల్, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెం. 5, బ్లాక్. సిలో రోడ్డు ను యథేచ్ఛగా కబ్జా చేస్తూ కులసంఘం పేరుతో భవనాన్ని నిర్మించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడం తో బస్తి వాసులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు వినతులు అందించడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇటీవల భవన నిర్మాణం పూర్తి చేసుకుని మళ్ళీ మందుబాబులకు అడ్డాగా మారడంతో విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి మంగళవారం బస్తి నేతలు, కాలనీ వాసులతో పెద్ద ఎత్తున ఉప.. కమిషనర్ చాముండేశ్వరిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి బస్తి ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి తో పాటుగా నేతలు భగవంత రెడ్డి , కె. వెంకటేష్, ఏ. ప్రభాకర్, పి. శంకర్ రెడ్డి, డి. తిరుపతి రెడ్డి, ఏం. కనకా రెడ్డి, జి. శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊరెల్ల పాఠశాలకు కంప్యూటర్లు, క్రీడా సామగ్రి పంపిణీ




**చేవెళ్ల మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెల్ల వార్డులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ సభ్యులు కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఫర్నిచర్, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ అధ్యక్షుడు కళ్యాణ్ పంగులూరి, కార్యదర్శి లక్ష్మి విసిరెడ్డి, సభ్యులు బాలకోటి, చక్రవర్తి పాల్గొని పాఠశాలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కె. శేఖర్, ఎస్. వెంకటేశం, పి. ప్రవీణ్, పి. సునీతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్డీవో పార్థసింహారెడ్డిని కలిసిన రావులపల్లి సర్పంచ్



**చేవెళ్ల మార్చి 10 (ప్రజా జ్యోతి):** ఇటీవల చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. పార్థసింహారెడ్డిని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి పాల్గొన్నారు. నాయకులు గోటూరి కుమార్ గౌడ్, బూర్ల శ్రీనివాస్, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి**
**- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా నాయకులు, ఉపాధ్యాయులకు సత్కారం**
**- సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు**




**చేవెళ్ల, మార్చి 10 (ప్రజా జ్యోతి):** మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య అత్యంత కీలకమని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండలంలోని గుండాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహిళా నాయకులు, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్ ఎం. కళ్యాణి యాదగిరి, గుండాల గ్రామ ప్రథమ పౌరుడి సతీమణి మాలతి రెడ్డి, వార్డ్ సభ్యురాలు ఈశ్వరి భాయి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శివలీల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు = ంబేకా, జడ్పీహెచ్ఎస్ మహిళా ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 5,000 బహుమతి అందజేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మరి. శివానందం, జి. శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ ఓ. యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ సాయి చైతన్య పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ. 13.00 కోట్ల నిధులు మంజూరు

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చ్ 10 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమైన అడుగు పడింది. ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి సహకారం కృషితో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన హెచ్ఎండిఏ అధికారులు మొత్తం రూ. 13.00 కోట్ల నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశారు. ఈ నిధులలో భాగంగా రూ. 3 కోట్ల 40 లక్షలతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే రూ. 9 కోట్ల 60 లక్షల వ్యయంతో సుమారు 10 కిలోమీటర్ల మేర బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి కాలనీలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచనున్నారు. ఇక హెచ్ఎండిఏ లేఔట్ పరిధిలోని రోడ్లపై చెత్త పేరుకుపోయి నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు 42 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయి. అదేవిధంగా లేఔట్‌లో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలంలో కూరగాయల వ్యాపారం సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే సుమారు 8 ఎకరాల పార్కు స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, స్ట్రీట్ లైట్స్ పెద్దలు మరియు పిల్లలకు ఆటవిడుపు కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు. ఇంకా వెస్ట్ సైడ్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ మాసం సహనం, దానం, సహోదర భావానికి ప్రతీక

**- బోయిన్‌పల్లి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపన ప్రతాప్**



**బోయిన్ పల్లి, మార్చి 10.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లి కడక్‌పుర ప్రాంతం నేతాజీ నగర్‌లో సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో గత 14 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. భారతదేశంలో అన్ని మతాలు సమానమని, సర్వమత సౌహార్దతే మన దేశ గొప్పతనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రంజాన్ మాసం ప్రధాన సందేశం దానం, సహనం, సహోదర భావంతో సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించడమేనని ఎమ్మెల్యే చెప్పారు. ఇన్నేళ్లుగా నిరంతరం ఇఫ్తార్ విందులను నిర్వహిస్తూ సామాజిక ఐక్యతకు కృషి చేస్తున్న సయ్యద్ అమీర్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, ప్రభు గుప్త, హైదర్, రియాజుద్దీన్, సదానంద్ తదితరులు, ముస్లిం మత పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి నగర్ డివిజన్ సాయి నగర్ కాలనీలో మహిళా దినోత్సవం వేడుకలు

### ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్

**ఉప్పల్ మార్చి 10 ప్రజా జ్యోతి** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఎంటి నగర్ డివిజన్ సాయి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలోని సుమారు 70 మంది మహిళలకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సన్మానం చేయడం జరిగింది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మహిళలకు జ్ఞాపికగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రావూఫ్ సార్ శ్రీనివాస్ మధు స్వామి రాజు వెలన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుంది

**పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట**

**ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్‌పల్లి హైదరాబాద్‌లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి, విద్యార్థులు, ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం, నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్‌పల్లి నుండి ఐటీ కారిడార్‌కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు. ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్‌గా మారుతుంది అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్నిఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు, వర్షాకాలంలో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు. కంచె, చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత రసీసీ రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి, చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు. హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని, సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు, వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్‌లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్‌లను మెరుగుపరచడం, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. వేలాది మంది ఉద్యోగులు, ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్నిపెంపొందించడానికి, ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు, కూకట్‌పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత, సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్న ఉడాసిన్ ముట్ట్‌కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్, వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ, వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది, ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో కూకట్‌పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. అదే విధంగా నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్ష్యులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమనులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్

**- 18 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి**

**- రెండు లక్షల రూపాయలు సంఘానికి ఇప్పిస్తే 10% ఇవ్వాలని డిమాండ్**

**- ఏసీబీ కార్యాలయం ఆశ్రయించి సమాచారం ఇచ్చిన మహిళలు**

**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ లో కమ్యూనిటీ ఆర్గనైజర్ పనిచేస్తున్న మురళి అనే ఉద్యోగి మహిళా దగ్గర్నుండి 18 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడని రంగారెడ్డి రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ తెలిపారు. కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ మూసాపేట్ డివిజన్లలో సీఈఓ గా పనిచేస్తున్న మురళి డ్వాక్రా మహిళ గ్రూప్ సంఘాలను ఆర్గనైజింగ్ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మహిళలకు వచ్చే సంక్షేమ నిధులు డ్వాక్రా నిధులు సంఘ సభ్యులకు పంపిణీ చేసే క్రమంలో మహిళా సంఘానికి రెండు లక్షల రూపాయలు ఇప్పిస్తే 10% లంచం కావాలని చెప్పడంతో రెండు లక్షలు ఇప్పిస్తే ఫైనల్ గా 18,000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారని తెలిపారు. అందులో భాగంగానే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి పై రైడ్ చేసి మురళి వద్ద నుండి 18 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని గత కొంతకాలంగా కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో, కుత్బుల్లాపూర్ లో విధులు నిర్వహించిన మురళి అక్రమంగా ఎంత సంపాదించాడో వివరాలు సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు



## నిరుపేద విద్యార్థి చదువుకు ఎలిమినేటి నరసింహారెడ్డి భరోసా

**ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల చదువుకు అడ్డంకి కాకూడదని వెల్లడి**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి10(ప్రజాజ్యోతి)** ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల చదువుకు ఆటంకం కాకూడదని, విద్యతోనే వారి భవిష్యత్తు బంగారు బాటలు పరుచుకుంటుందని తుర్కయంజాల్ బిజెపి యువ నాయకులు ఎలిమినేటి నరసింహారెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తమ కూతురిని పాఠశాలలో చదివించడానికి ఇబ్బందులు పడుతున్న ఆ నిరుపేద కుటుంబానికి ఆయన నేనున్నానంటూ ఆపన్న హస్తం అందించాడు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ప్రణతి బ్రిలియంట్ హైస్కూల్లో 8వ తరగతి విద్యనభ్యసిస్తుంది. ప్రణతి తల్లిదండ్రులు స్కూల్ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న యువనేత ఎలిమినేటి నరసింహారెడ్డి బ్రిలియంట్ స్కూల్ కు వెళ్లి ఫీజుకు సంబంధించిన చెక్కును విద్యార్థి చేతుల మీదుగా యాజమాన్యానికి అందజేయడం జరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా ఆ విద్యార్థి ఫీజుకు సంబంధించిన డబ్బులను తన సొంత నిధుల నుండి అందజేయడం మరో విశేషం. భవిష్యత్తులోనూ ప్రణతి చదువుకున్నన్ని రోజులు అందుకు అయ్యే స్కూల్ ఫీజు ఖర్చును తానే భరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ టీం సభ్యులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నాణ్యత లోపం లేకుండా రోడ్డు వేయాలి

**కాంట్రాక్టర్‌కు మొహమ్మద్ రఫీక్ ఆదేశాలు**



**ఉప్పల్ మార్చ్ 10 ప్రజా జ్యోతి** రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ రాత్రి సమయంలో ఓల్డ్ రామంతపూర్ ప్రాంతంలో జరుగుతున్న డాంబర్ రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్డు పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా మంచి ప్రమాణాలతో డాంబర్ రోడ్డు వేయాలని కాంట్రాక్టర్‌కు కఠినంగా సూచించారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే మన్నికైన రోడ్డు నిర్మాణం జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రామంతపూర్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మొహమ్మద్ రఫీక్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్స్పెక్టర్ మహేందర్, మహమ్మద్ లతీఫ్ బాయ్, మహమ్మద్ ముజాఫర్, తోట శంకర్, రాజ్ కుమార్, గుప్తా ప్రసాద్, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ అఖిల్, మొహమ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికరతే సమాజ ప్రగతికి పునాది మాజీ కార్పొరేటర్ బన్నాల గీత




**ఉప్పల్ మార్చి 10 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈస్ట్ కళ్యాణపురిలో ఘనంగా జరిగాయి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతి ఒక్క మహిళ తన వంతు పాత్ర పోషించాలని, మహిళల అభ్యున్నతికి ప్రతి మహిళ తోడ్పాటు అందించాలని, మహిళలను గౌరవించే ప్రత్యేక రోజు మహిళా దినోత్సవం అని కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళల పాత్ర అపారమైనదని పురుషులతో సమానంగా దూసుకుపోతున్న సంపూర్ణ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూచైల్డ్ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ పుష్పా రెడ్డి కీ మేనేజర్ రమేష్ కు వారి ఆర్గనైజేషన్ లో ఉన్న ప్రతి మహిళకు వారు అభినందనలు తెలుపుతూ చైల్డ్ వికాస్ ఫౌండేషన్ 90 శాతం మంది మహిళలతో నే ఈ ఆర్గనైజేషన్ ని నడుపుతున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ చేతుల మీదుగా టైలరింగ్ శిక్షణ పొందిన సుమారు 100 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ పుష్పా రెడ్డి మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ గారిని వారి సంస్థ మహిళలతో కలిసి గీతా ప్రవీణ్ గారిని శాలువాతో సత్కరించి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వారు చిలుకానగర్ డివిజన్ ని 126 కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని ఒక మహిళగా వారు మిగతా మహిళలకు ఎంతో ఆదర్శంగా నిలిచారని చెబుతూ వారి సేవలు అభినందనీయమని వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపక ను అందజేస్తూ ముందు ముందు భవిష్యత్తులో వారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు మనసుతో కోరుకుంటున్నాను అని అన్నారు కార్యక్రమంలో పుర ప్రముఖులు గోనె ఫిలిప్స్,డా. వి శ్యామల సబ్ ఇన్స్పెక్టర్, దాసరి గ్లోరీ ఆనంద సుప్రీంకోర్టు అడ్వకేట్, డాక్టర్ గూగు శ్యామల రైటర్ రీసర్చ్ అండ్ సోషల్ ఆక్టివిస్ట్, సుజాత బుర్ల, శారద ఫౌండేషన్ సోషల్ యాక్టివిటీ డాక్టర్ అనిత, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కబ్జాలకు గురవుతున్న భూముల్ని కాపాడాలి

### రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి లిక్కి వెంకటరెడ్డి

### తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేత



**యాచారం, మార్చి 10 (ప్రజాజ్యోతి):** కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి లిక్కి వెంకటరెడ్డి చెప్పారు. తహసిల్దార్ అయ్యప్పను లిక్కి వెంకటరెడ్డి ఇతరులు కలసి వినతి పత్రం అందజేశారు. నక్కర్త రెవిన్యూ గ్రామములో ప్రభుత్వ భూమి, తుమ్మాయి కుంట, లక్ష్మి నర్సింహ్యా స్వామి దేవాలయము పక్కన భూమిని ఇతరులు, గ్రామస్తులు కబ్జాలకు పాల్పడుతూ భూములను సాగు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ప్రభుత్వ భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని హద్దు రాళ్లను నిర్ణయించాలని కోరారు. కబ్జాలకు గురవుతున్న భూమిని ప్రజా ఉపయోగ నిమిత్తం వినియోగించాలని కోరారు.

# ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసిన ఉప్పల్ డివిజన్ బిజెపి నాయకులు





**ఉప్పల్ మార్చి 10 ప్రజా జ్యోతి** ఢిల్లీ లో పార్లిమెంట్ లోకసభ బడ్జెట్ సమావేశం ప్రత్యేక్షంగా చూసి అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా నితిన్ నబీన్ తెలంగాణ లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలనీ ఆదేశించడమైనది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి , ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర డివిజన్ ప్రధానకార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ డివిజన్ కోశాధికారి దువ్వల రమేశ్

# రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమరశెట్టి సాయిబాబా కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనకు రాగం జంగయ్య యాదవ్,రాగం హరి శంకర్ యాదవ్,శంకరి రాజు ముదిరాజ్ స్వాగతం తెలిపారు. అనంతరం కొమిరిశెట్టి సాయి బాబా అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పల్లపు సురేం దర్,రాజు నాయక్,బల్ల వెంకటేష్ యాదవ్,రమేష్ గౌడ్, టీ.మల్లేష్ యాదవ్,దార్గుపల్లి పరమేశ్, అనిల్ సింగ్,నరేష్ సింగ్,భాస్కర్,బల్ల నరేష్, పల్లపు నర్సింగ్,ఇ. నరసింహ,శాంకరీ శ్రీనివాస్,జి. పరశురాం,జి.రాము తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత డ్రైవింగ్‌లో ఆదర్శంగా నిలిచిన ట్రక్ డ్రైవర్లను

## -విశిష్ట సారధి సర్టిఫికెట్ తో సన్మానం



**శేరిలింగంపల్లి,మార్చి 10 (ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వం ఆధీనంలోని జాతీయ రహదారి నెట్‌వర్క్ అభివృద్ధికి బాధ్యత వహించే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా,టోల్ సేకరణ నిర్వహణకు బాధ్యత వహించే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా విశిష్ట సారథి సన్మాన కార్యక్రమం ద్వారా సురక్షిత డ్రైవింగ్‌లో ఆదర్శంగా నిలిచిన ట్రక్ డ్రైవర్లను హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించాయి. జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను ప్రోత్సహించడం,ఉత్తమ డ్రైవింగ్ ప్రవర్తన చూపిన వాణిజ్య వాహన డ్రైవర్లను గౌరవించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. నగర శివారులోని ముత్తంగి ట్రక్ పార్కింగ్ సౌకర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో “విశిష్ట సారథి సర్టిఫికెట్‌తో 10 మంది ట్రక్ డ్రైవర్లను సత్కరించారు. వీరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, లేన్ క్రమశిక్షణను పాటించడం,జాతీయ రహదారులను అందరికీ సురక్షితంగా మార్చడంలో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్, ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ చౌహాన్,అలాగే హైవే మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ ముదిత్ అగర్వాల్ న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఐదు నగరాల్లో ఒకేసారి నిర్వహించబడింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా దేశంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణ,నిర్వహణ బాధ్యతలను చూసే ప్రభుత్వ సంస్థ. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ భారత జాతీయ రహదారులపై డిజిటల్ టోల్ సేకరణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ అమలు, నిర్వహణ బాధ్యతలను నిర్వహించే ప్రభుత్వ సంస్థ. హైదరాబాద్‌కు చెందిన లాజిస్టిక్స్ ప్లాట్‌ఫారమ్ లోడ్సోర్ వ్యవస్థాపకుడు అజిత్ భండారి మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని ఎన్ హెచ్ ఎ ఐ, ఐహెచ్‌ఎంసిఎల్ కలిసి లాజిస్టిక్స్ టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌లు ట్రక్‌సువిధా లోడ్సర్ సహకారంతో నిర్వహించాయని తెలిపారు. ఈ సంస్థలు దేశవ్యాప్తంగా డ్రైవర్ సమాజంతో కలిసి బాధ్యతాయుతమైన,సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించేందుకు పనిచేస్తున్నాయని చెప్పారు. విశిష్ట సారథి కార్యక్రమం ట్రక్ డ్రైవర్ల,రవాణా కార్మికుల సంక్షేమం,గుర్తింపును లక్ష్యంగా పెట్టుకున్న ఒక ప్రత్యేక కార్యక్రమం. డ్రైవర్ల నైపుణ్యాలను మెరుగుపరచడం,రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం, ఆరోగ్య,సంక్షేమ అంశాలను ప్రోత్సహించడం, అలాగే జాతీయ రహదారులపై బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేసే డ్రైవర్లను గుర్తించి గౌరవించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం కింద ప్రొఫెషనల్ ట్రక్ డ్రైవర్లకు శిక్షణ, సహాయం అందించడంతో పాటు వారి సేవలను గౌరవించడం జరుగుతుంది. కేంద్ర రహదారి రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి నాయకత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం సురక్షితమైన,సమర్థవంతమైన డ్రైవింగ్ విధానాలను ప్రోత్సహించడమే కాకుండా డ్రైవర్ల ఆరోగ్యం,సంక్షేమ సమస్యలపై అవగాహన పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

# టీ20 వరల్డ్ కప్ విజేతలు సూర్యకుమార్ యాదవ్

## - తిలక్ వర్మ ట్రూజోన్ సోలార్లో వ్యూహాత్మక పెట్టుబడి



**శేరిలింగంపల్లి, మార్చి 10 (ప్రజాజ్యోతి):** సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ఆధ్వర్యంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ సౌర శక్తి పరిష్కారాల సంస్థ ట్రూజోన్ సోలార్లో ఐసిసి పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 విజేతలైన భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్,అదే జట్టుకు చెందిన ఆటగాడు తిలక్ వర్మ వ్యూహాత్మక పెట్టుబడి పెట్టారు. ఈ పెట్టుబడి భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న పునరుత్పాదక శక్తి రంగంలో కంపెనీ వృద్ధికి మరింత బలం చేకూర్చనుంది. ట్రూజోన్ సోలార్ వ్యవస్థాపకుడు,మేనేజింగ్ డైరెక్టర్ చారుగుండ్ల భవాని సురేష్ మాట్లాడుతూ, ఈ ఇద్దరు క్రికెటర్లు కంపెనీలో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. సంస్థ దీర్ఘకాలిక దృష్టి, అలాగే భారతదేశంలో శుభ్రమైన శక్తి మార్పులో సంస్థ చేస్తున్న పాత్రపై వారికి నమ్మకం ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. సౌర శక్తి రంగంలో ట్రూజోన్ సోలార్ ఇప్పటికే 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసింది. ఈ కాలంలో మేము విశ్వసనీయమైన సౌర పరిష్కారాలను అందించడం, అలాగే పరిశ్రమలోనే బలమైన ఆఫ్టర్-సేల్స్ సేవల వ్యవస్థను నిర్మించడం పై దృష్టి పెట్టాము. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ మా కంపెనీలో పెట్టుబడి పెట్టడం అంటే మా దృష్టిపై, అలాగే పునరుత్పాదక శక్తి రంగంలో మేము సంపాదించిన విశ్వసనీయతపై వారి నమ్మకానికి నిదర్శనం,అని చారుగుండ్ల భవాని సురేష్ అన్నారు. సౌర శక్తి ఈరోజు పర్యావరణ బాధ్యత మాత్రమే కాకుండా దేశానికి ఒక గొప్ప అవకాశం కూడా. ట్రూజోన్ సోలార్లో మా లక్ష్యం శుభ్రమైన శక్తి వినియోగాన్ని వేగవంతం చేయడం, అలాగే భారతదేశం నుంచే ఒక విశ్వసనీయమైన, సేవా ఆధారిత సౌర బ్రాండ్‌ను నిర్మించడం,అని ఆయన తెలిపారు. కంపెనీ వృద్ధి ప్రయాణానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల మద్దతు కూడా లభించింది. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఇప్పటికే ఈ కంపెనీలో పెట్టుబడిదారుడిగా ఉన్నారు. అలాగే తెలుగు సినీ సూపర్ స్టార్ మహేష్ బాబు ట్రూజోన్ సోలార్ బ్రాండ్ అంబాసడర్‌గా వ్యవహరిస్తూ, శుభ్రమైన మరియు స్థిరమైన శక్తి పరిష్కారాలపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. ప్రస్తుతం ట్రూజోన్ సోలార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బలమైన స్థితిని ఏర్పరచుకుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా త్వరలో కర్ణాటక, తమిళనాడు,ఒడిశా రాష్ట్రాల్లో కూడా కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ట్రూజోన్ సోలార్లో 580 మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. సంస్థకు 82కి పైగా ఛానల్ పార్ట్‌నర్లు,సర్వీస్ సెంటర్లు ఐదు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. అదనంగా,కంపెనీ సాంకేతిక ఆధారిత ఆఫ్టర్-సేల్స్ సర్వీస్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను అమలు చేసి,రెసిడెన్షియల్, కమర్షియల్,ఇండస్ట్రియల్ వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందిస్తోంది.

# ఘనంగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు

## - వేద పండితుల ఆశీర్వచనంతో కూడిన జన్మదిన శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,మార్చి 10 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ గారు, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్‌స్టన్ పార్క్ విల్లాస్ నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సభ్యులు, అభిమానులు.. ప్రతిఒక్కరూ విచ్చేసి యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ని గజమాలలతో,శాలువాలతో సత్కరస్తూ.. పూలబొకేలను బహుకరిస్తూ.. ఆత్మీయతతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ.. హృదయపూర్వకంగా నిండుమనస్సుతో రాగం అనిరుధ్ యాదవ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలు మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధి మార్గంలో మమ్మల్ని నడిపిస్తున్న ఆశయాల యువనేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాగం అనిరుధ్ యాదవ్ ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్లు నవ్వుతూ.. ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆ భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించి జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

# రెట్టింపు ఉత్సాహంతో పని చేయండి

## - ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం..



**శేరిలింగంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి):** అవార్డులు.. రివార్డులు తీసుకోవడంతో పాటు మరింతగా ఉత్సాహంగా పని చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అన్నారు. అబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చాంబర్‌లో 14 టీమ్‌లకు నగదు రివార్డ్ మంగళవారం డైరెక్టర్ అందించారు. ఈ నగదు రివార్డుల పంపిణిలో డైరెక్టర్ తోపాటు జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, డిప్యూటి కమిషనర్ ప్రణవీలు ఉన్నారు. మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాసరెడ్డి టీమ్‌లకు సంగారెడ్డిలో 850 కేజీల గంజాయితో పాటు ముగ్గురికి 20 సంవత్సరాల శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టిన టీమ్‌కు, నర్సాపూర్‌లో 587.25 లీటర్ల ఎన్‌డీపీఎల్ మద్యం పట్టుకున్న టీమ్‌కు, పటాన్ చెరువులో 122.85 కేజీల గంజాయిని పట్టుకున్న టీమ్‌కు నగదు రివార్డులను అందించారు. ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ టీమ్‌లు వైరా స్టేషన్ పరిధిలో 101.5 కేజీల గంజాయి, 2.7 కేజీల హాషీస్ అయిల్ కేసును పట్టుకున్న టీమ్‌కు, భద్రాచలంలో 50.4 కేజీల గంజాయిని పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌కు, నేలకొండపల్లిలో 21,420 కేజీల బెల్లాన్ని పట్టుకున్నటీమ్‌కు, అశ్వారావు పేట్‌లో 4104 కేజీల బెల్లాన్ని పట్టుకున్న టీమ్‌లకు నగదు రివార్డులను అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో 4080 కేజీల బెల్లాని పట్టుకున్న టీమ్‌కు నగదు రివార్డులను అందించారు. భద్రాచలం 2.2 కేజీల హాషీస్ అయిల్ పట్టుకున్న ఎస్టీఎఫ్ సీఐ వెంకటేశ్వర్లులకు, ధూల్‌పేట్ సీఐ మధుబాబుకు నగదు రివార్డులను అందించారు. వీరితోపాటు ఎస్టీఎఫ్ ఏ టీం నంద్యాల అంజిరెడ్డి టీమ్‌కు, సికింద్రాబాద్‌లో 206.75 లీటర్ల ఎన్‌డీపీఎల్ లిక్కర్‌ను పట్టుకున్న సీఐ జగన్‌మోహన్‌రెడ్డికి, మీర్‌పేట్‌లో 64.6 టీటర్ల ఎన్‌డీపీఎల్ మద్యాన్ని ఎంపీఆర్ చంద్రశేఖర్ టీమ్‌కు, అదిలాబాద్‌లో 63.80 లీటర్ల మద్యాన్ని పట్టుకున్న ఎస్టీఎఫ్ సీఐ బిక్షారెడ్డికి, ఉప్పల్‌లో 61.80 లీటర్ల మద్యాన్ని పట్టుకున్న ప్రదీప్‌రావు టీమ్‌కు అమీర్‌పేట్‌లో 50.62 టీటర్ల మద్యం పట్టుకున్న స్మీత సౌజన్య టీమ్‌కు నగదు రివార్డులను అందించారు.

# డిగ్రీ అనంతరం ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి10(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ , తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ సహకారంతో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ కెరీర్ ఆఫ్టర్ డిగ్రీ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ సదస్సు నిర్వహించామని కళాశాల కెరీర్ గైడెన్స్ ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు విద్యార్థులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత విద్య ప్రవేశ పరీక్ష లు సిద్ధం కావాలని పీజీ కోర్సెస్ ఉన్నత విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు అందిపుచుకోవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు తమ కెరీర్‌ను తెలివిగా ఎంచుకోవడానికి మార్గదర్శకత్వం, దిశానిర్దేశం చేయడానికి. ఈ కార్యక్రమం ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షలలో అనుకూలమైన కెరీర్ ఎంపికలను సూచించడానికి ఉద్దేశించబడింది. శ్రీధర్ ఇన్స్టిట్యూషన్ ఎండీ సంతోష్ రెడ్డి డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం అంతర్దృష్టితో కూడిన మరియు వనరులతో కూడిన సెషన్‌ను తీసుకున్నారు, వారి కెరీర్‌కు అందుబాటులో ఉన్న వివిధ ఎంపికలను వివరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వారితో చురుకుగా సంభాషించారు. ప్లేస్‌మెంట్ అవకాశాలు మరియు కెరీర్ మార్గాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులు సంతోషంగా మరియు ఉత్తేజంగా భావించారు. డా. ఎ. దుర్గాప్రసాద్ వివిధ కెరీర్ ఎంపికలు మరియు ఉన్నత విద్యా కోర్సు ప్రవేశ పరీక్షలు, వివిధ విశ్వవిద్యాలయాల పేపర్ ప్యాటర్న్ గురించి కూడా వివరించారు. డా. డి. మక్ల టిఎస్‌కెసి కో–ఆర్డినేటర్ వివిధ విశ్వవిద్యాలయాల పరీక్షా విధానాలు, సిలబస్ మరియు రైల్వే గ్రూప్ డి నుండి సివిల్ సర్వీస్ పరీక్షల వరకు ప్రతి పరీక్షకు సూచించిన ఇంగ్లీష్ సబ్జెక్ట్ మార్కుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ , తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ సహకారంతో, అంతిమ సంవత్సరం విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది, విద్యార్థులు తమ కెరీర్‌ను తెలివిగా ఎంచుకోవడానికి మార్గదర్శకత్వం మరియు దిశానిర్దేశం చేయడానికి. ఈ కార్యక్రమం ఉన్నత విద్య పోటీ పరీక్షలలో అనుకూలమైన కెరీర్ ఎంపికలను సూచించడానికి ఉద్దేశించబడింది. శ్రీధర్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి , డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం అంతర్దృష్టితో కూడిన మరియు వనరులతో కూడిన సెషన్‌ను తీసుకున్నారు మరియు వారి కెరీర్‌కు అందుబాటులో ఉన్న వివిధ ఎంపికలను వివరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వారితో చురుకుగా సంభాషించారు. ప్లేస్‌మెంట్ అవకాశాలు మరియు కెరీర్ మార్గాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులు సంతోషంగా మరియు ఉత్తేజంగా భావించారు. డా. ఎ. దుర్గాప్రసాద్ సర్ వివిధ కెరీర్ ఎంపికలు ఉన్నత విద్యా కోర్సు ప్రవేశ పరీక్షలు, వివిధ విశ్వవిద్యాలయాల పేపర్ ప్యాటర్న్ గురించి కూడా వివరించారు. డా. డి. మక్ల టిఎస్‌కెసి కో–ఆర్డినేటర్ వివిధ విశ్వవిద్యాలయాల పరీక్షా విధానాలు, సిలబస్ మరియు రైల్వే గ్రూప్ డి నుండి సివిల్ సర్వీస్ పరీక్షల వరకు ప్రతి పరీక్షకు సూచించిన ఇంగ్లీష్ సబ్జెక్ట్ మార్కుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కెరియర్ క్లాస్ యాప్ ను ఉచితంగా వినియోగించుకోవడానికి ఐసెట్ మరియు బ్యాంకింగ్ పరీక్షల కోసం వినియోగించుకోవచ్చని తెలిపారు. కళాశాల స్టాఫ్–క్లబ్ కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ప్రణాళికలు వేసుకొని ఛార్టర్డ్ అకౌంటెంట్, కామర్స్, ఎంబీఏ, సివిల్స్ గ్రూప్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, ఉప ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ ఇన్‌స్టిట్యూషన్ ఎండి ఈ ఆర్ సంతోష్ రెడ్డి, నవీన్ పోలుగం ,కెరీర్ గైడెన్స్ ప్లేస్మెంట్ సెల్ కో–ఆర్డినేటర్, డాక్టర్ ఏ. దుర్గాప్రసాద్,తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ హెడ్, ఇంగ్లీష్ విభాగం డాక్టర్ డి. మక్లా, కళాశాల స్టాఫ్–క్లబ్ కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ వి. నాగరాజు, డాక్టర్. యాదగిరి రెడ్డి, డా. వెంకటేశ్వర్లు, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ వి. నాగరాజు, మరియు లైబ్రరీ సిబ్బంది విభాగం ఈ అత్యంత ఉత్తేజకరమైన సెషన్‌లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా బండలాగు పోటీలు

## - ప్రేక్షకులను ఆకట్టుకున్న జోడేద్దుల విన్యాసాలు
## - వీక్షించడానికి తరలివచ్చిన వేలాది మంది ప్రజలు



**తలకొండపల్లి మార్చ్10 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ప్రతి ఏటా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కార్య నిర్వాహకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ మరియు పాలకవర్గంతో పాటు ఆలయ కమిటీ నిర్వహకులు దేవుని పడకల్ గ్రామంలో అంతరాష్ట్ర బండ లాగుడు పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ, ఆంద్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 7జతల జోడేద్దులు బండలాగు పోటీలలో పాల్గొన్నారు. ఈ బండలాగు పోటీలను వీక్షించడానికి ఆయా గ్రామాల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. బండలాగు పోటీలలో జోడేద్దుల విన్యాసాలు ప్రేక్షకులను ఆకర్షించాయి. ఈ పోటీల్లో కడప జిల్లా కారంజయ మరియు మచ్చలపులి మార్థల చంద్ర ఓబుల్ రెడ్డి చౌటపల్లి వారు మొదటి విజేతగా నిలిచి రూ. 1లక్ష 10వేలు అందుకున్నారు. నంద్యాల జిల్లా పెసారవాయి కొండారెడ్డి చాగలమర్రి మరియు కాలమ్ వారు రెండవ విజేతగా నిలిచి రూ. 90వేలు, కర్నూలు జిల్లా యనగండ్ల బాయకాటి జొడ్డెన్న వారు మూడో విజేతగా నిలిచి రూ. 70వేలు, కర్నూలు జిల్లా గుడికల్ వెంకటేష్ యానగండ్ల మరియు మారెమ్మ వారు నాలుగో విజేతగా నిలిచి రూ. 50, నల్గొండ జిల్లా కొప్పోలు గ్రామ సత్యనారాయణ ఐదవ విజేతగా నిలిచి రూ. 30వేలు, గుంటూరు జిల్లా కొండబాలవారి పాలెం జి. పి చౌదరి బుల్స్ ఆరో విజేతగా నిలిచి రూ. 20వేలు, హైదరాబాద్ జిల్లా రోహన్ బాబా ఏడవ విజేతలుగా నిలిచి రూ. 10వేలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. వీరికి నిర్వాహకులు నగదుతో పాటు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, బిసి సంఘం చైర్మన్ గుజ్జు రి రాఘవేందర్, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపిశెట్టి రాములు, బిఆర్ఎస్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎల్ఎన్ రెడ్డి, చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం, గ్రామ ఉప సర్పంచ్ అంబటి వేంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు నాయకులు తదితరులు ఉన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, మార్చ్ 10, (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లు అన్నారు. మంగళవారం మూడుచింతల పల్లి మున్సిపాలిటీ 2వ వార్డు (పోతారం) కు చెందిన మోర లక్ష్మి, మోర అరుణ, జీలకర్ర లక్ష్మి, వంగా లలిత, రత్నల శాంతమ్మ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్, వెంకటేష్ మాట్లాడుతూ.... మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహ వసతి కల్పించడమే మా ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్నాల మహేష్, జెర్రి పోతుల నర్సిములు, గుర్రం బస్వా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, హరి బాబు, రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరాలి

# జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ప్రారంభం

**మొయినాబాద్, మార్చి 10 (ప్రజా జ్యోతి):** దేశ రక్షణ కోసం యువత ఆర్మీలో చేరి దేశ సేవలో భాగస్వాములు కావాలని వన్ తెలంగాణ బెటాలియన్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ పునీత్ శర్మ పిలుపునిచ్చారు. మొయినాబాద్ మున్సిపాలిటీ లోని యెన్కెపల్లి పరిధిలో ఉన్న జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) శాఖను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ పునీత్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశ రక్షణకు తమ వంతు పాత్ర పోషించేందుకు ఆర్మీలో చేరాలని సూచించారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ ద్వారా సైన్యంలో చేరే అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా భావం పెంపొందుతాయని వివరించారు. భారతదేశానికి సేవ చేయాలనే సంకల్పంతో యువత ముందుకు రావాలని, దేశ సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు శారీరక దృఢత్వాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేబీ విద్యాసంస్థల కార్యదర్శి జేవీ కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమాచారి, డైరెక్టర్ సంజయ్, క్యాంపస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కల్నల్ దూబే, జేబీఐఈటీ డీఓజీ చైర్మన్ కౌలురి ఇనాక్, సీటీఓ సంతోష్ కుమార్, డాక్టర్ కార్తికేయన్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అట్టహాసంగా మండలి గోపాల్ జన్మదిన వేడుకలు



**యాచారం, మార్చి 10 (ప్రజాజ్యోతి):** కేకుల కోతలతో కేకల మోతలతో అభిమానుల కోలాహలం నడుమ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు, మాల మహానాడు మండల అధ్యక్షులు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మండలి గోపాల్ పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గోపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో గోపాల్ మరెన్నో ఉన్నత పదవుల్ని అధిరోహించాలని కోరారు. పుట్టినరోజు ఎనలేని సంతోషాలను కలిగిస్తూ అద్భుతమైన విజయాలతో ముందుకెళ్లేలా ఆనందమయ జీవితం మరింత శుభప్రదం కావాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకల్లో ఉపసర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు మండలి మంజుల, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో గన్ పార్క్ మిలియన్ మార్చ్‌కు ముందు ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు

### మొయినాబాద్‌లో పోలీసుల అప్రమత్తం -- మండల నేతలు హౌస్ అరెస్ట్



**మొయినాబాద్, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):** చలో గన్ పార్క్ మిలియన్ మార్చ్ కార్యక్రమం నేపథ్యంలో మొయినాబాద్ మండలంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మిలియన్ మార్చ్‌కు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లే అవకాశముండటంతో అప్రమత్తమైన పోలీసులు కీలక నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో మండల అధ్యక్షులు న్యాలటి మహిపాల్, మండల యువజన అధ్యక్షుడు ఈదులకంటి రాజు ముదిరాజ్‌లను పోలీసులు వారి నివాసాల్లోనే హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. మిలియన్ మార్చ్‌లో పాల్గొనకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ పరిణామంతో స్థానిక కార్యకర్తల్లో కొంత ఉద్రిక్తత నెలకొంది. పలువురు నాయకులు, కార్యకర్తలు పోలీసుల చర్యలను ఖండిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను హరించకుండా ఉద్యమాలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. అయితే శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ముందస్తు చర్యలు తీసుకున్నామని పోలీసులు వెల్లడించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచేందుకు పోలీసులు పలు ప్రాంతాల్లో గస్తీ పెంచారు. మిలియన్ మార్చ్ నేపథ్యంలో మండలంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు,

## కోర్టు వివాద స్థలంలో ప్రార్థన మందిర నిర్మాణంపై వివాదం

### హిందూ ధార్మిక సంఘాల ఆగ్రహం -- నిర్మాణాలు నిలిపివేయాలని డిమాండ్

### ప్రార్థన మందిరం వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో శాంతి భద్రతల కోసం మోహరించిన బోయిన్‌పల్లి, అల్వాల్ పోలీసులు



**బోయిన్‌పల్లి, మార్చి 10.(ప్రజా జ్యోతి):** కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో ప్రార్థన మందిర నిర్మాణం చేపడుతున్నారని హస్మంత్‌పేట్ ప్రాంతానికి చెందిన హిందూ ధార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్మంత్‌పేట్ చెరువు కట్ట సమీపంలోని ప్రార్థన మందిరం వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన రాలేదని ఆంజనేయ యువజన సంఘం అధ్యక్షుడు, సోషల్ వర్కర్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి, స్థానిక యువ నాయకుడు కన్నె ప్రకాష్, మేడ్చల్--మల్కాజిగిరి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ మీడియాతో మాట్లాడుతూ, 2014 నుంచి ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉన్నప్పటికీ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పనులు కొనసాగించడం సరైంది కాదని ప్రశ్నించారు. హిందూ సంఘాలు నిరసనకు దిగడంతో ఘటన స్థలానికి బోయిన్‌పల్లి, అల్వాల్ పోలీసులు చేరుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. 2014 నుంచి తాము ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నామని, గతంలో తమపై కేసులు కూడా నమోదు అయ్యాయని స్థానికులు తెలిపారు. అస్మత్ పేట్ చెరువు కట్ట ప్రాంతం హిందువులకు సంబంధించిన అనేక పండుగలు, సంప్రదాయాలతో ముడిపడి ఉందని, ఇక్కడ మత విద్వేషాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణకు అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు ప్రార్థన మందిరం వద్ద భారీగా మోహరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, డిప్యూటీ డీసీపీ రామ్‌కుమార్, కార్ఖానా ఏసీపీ రమేష్, బోయిన్‌పల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, అల్వాల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు. అలాగే రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఏనుగుల తిరుపతి, శివాలయం టెంపుల్ అధ్యక్షుడు రాకేష్, సెక్రటరీ మధు, హస్మంత్‌పేట్ కట్ట మైసమ్మ టెంపుల్ చైర్మన్ పప్పు పటేల్, మక్కల శివరాజు, యశ్వంత్ యాదవ్, ప్రవీణ్, హస్మంత్‌పేట్, అంజయ్య నగర్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వామ్యం కావాలి

- తలకొండపల్లిలో 30 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేస్తాం.
- అందరికీ ఒకే విద్య అందించేందుకే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేస్తున్నాం
- తలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తా
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి...





**తలకొండపల్లి మార్చ్10 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మార్చి ఆరు నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లోని అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో అధికారులు, ప్రజాప్రతినిధ ులు, నాయకులందరూ భాగస్వామ్యం వహించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతినిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా సెక్రటరీలకు దిశ నిర్దేశం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. అలాగే మండలంలో ఉన్న న్యాయమైన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మార్వోకు తెలియజేశారు. మండలంలోని విద్యా వ్యవస్థ, పాఠశాలలో పరిశుభ్రత ఉండే విధంగా పాఠశాల భవనాల పర్యవేక్షణలో ఎంఈఓ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలన్నారు. తలకొండపల్లి మండల కేంద్రములో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఆరోగ్య మంత్రిత్వశాఖ వారితో పలుమార్లు మాట్లాడామని త్వరలోనే 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రస్తుతం తలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నిరంతరం డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే డాక్టర్ల సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అందరికీ ఒకే విద్య అందించేందుకే తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ శివార్లలో రూ. 200కోట్ల ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందిపై ఆరోపణలు ఉన్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. తలకొండపల్లి ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సిబ్బంది ఉండేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. త్వరలోనే డాక్టర్ల సదుపాయాలు, అలాగే గ్రామాల అభివృద్ధి ప్రాధికార కోసం నిరంతరం పని చేస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ డిహెచ్ఎంఓ లక్ష్మీ ప్రసన్న, తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, తలకొండపల్లి ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, సిహెచ్ఓ చిట్టిబాబు, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, తలకొండపల్లి తహసీల్దారు రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు మ్యాకం వీరేశలింగం, కాసు శ్రీనివాస్ రెడ్డి, కొర్ర శిరీష కృష్ణ నాయక్, జీనుకుంట్ల చంద్రశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు ఎండి. అజీమ్, చెర్ల వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, తలకొండపల్లి వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, పోతుగంటి కుమార్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ యాదవ్ నాయకులు ఆవంచ శ్రీనివాస్ రెడ్డి, మీసేవ మల్లేష్ డాక్టర్ స్నేహలత, సైదమ్మ తదితరులు ఉన్నారు.

## నల్లగండ్ల గోపన్ పల్లి లో భారీగా అక్రమ నిర్మాణాలు

-టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు...







**శేరిలింగంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కొందరు స్థానికులు అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్వయంగా వెళ్లి సంబంధిత అధికారికి ఫిర్యాదు చేసినా కూడా వారు ఏమీ పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు నిర్వర్తిస్తున్న వారి ఉద్యోగానికి న్యాయం చేయడం లేదని, ప్రజలు చేసిన ఫిర్యాదులు మాత్రం చెత్తబుట్టలో పడేస్తున్నారని స్థానికులు అంటున్నారు. గచ్చిబౌలి డివిజన్ లో నల్లగండ్ల గోపన్ పల్లి లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. ఇట్టి అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని తెలిపారు. ఇప్పటికీ అక్రమ నిర్మాణాలను కట్టడి చేయకపోతే భావితరాల వారు చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల, గోపన్ పల్లి లో ప్రతి ఒక్క బిల్డింగ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని ఆకాశమే హద్దుగా రెండు మూడు అంతస్తులకు పర్మిషన్ తీసుకొని ఐదు ఆరు అంతస్తులు నిర్మిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు పర్యవేక్షించకుండా ముడుపులకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రజలకు ఇబ్బంది మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వసతి రోడ్లు పార్కింగ్ వ్యవస్థ తదితర అంశాలపై దృష్టి పెట్టి అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలాచోట్ల పార్కింగ్ లేక వాహనాలను రోడ్లపై పెడుతున్నారని ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షించి అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని స్థానికులు తెలిపారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బోయిన్‌పల్లి విద్యార్థుల ప్రతిభ

## - గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు



**బోయిన్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నగరంలోని ఆరంగార్ కాటేదాన్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన 3వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కిక్కర్స్ మాస్టర్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బోయిన్‌పల్లి అంజయ్య నగర్‌కు చెందిన సుబ్బు షోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు 10 విభాగాల్లో పోటీ చేసి మొత్తం 6 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ పోటీల్లో అల్వాల్‌కు చెందిన సౌమిత్, లూహిత్, లోహిత్, మోహిత్, బి. కార్తీక్ తదితరులు మెడల్స్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో ఇంద్రసేన మెడల్స్ సాధించిన బోయిన్‌పల్లి డివిజన్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన క్రీడ అని తెలిపారు. కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణతో పాటు మానసికంగా దృఢంగా ఉండగలమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను శిక్షణ ఇచ్చిన మాస్టర్స్ డి. సురేందర్ సుబ్బు, డి. వంశీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చేసిన సాధన వల్లే ఈ విజయాలు సాధించగలిగారని తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెజుకి షోటోఖాన్ కరాటే ఇండియా చీఫ్ మాస్టర్ నగేష్, నవీన్ బుర్రని, శ్రీకాంత్, మామునూరు ప్రవీణ్, స్టిక్కర్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మాస్టర్ నాగరాజ్, నరసింహ, బబ్బి సిద్ధార్థ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

**. స్థానిక ప్రజల హర్షం**

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి శిక్షణ అందించిన మాస్టర్స్ మరియు సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నక్కలపల్లి గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్ శంకుస్థాపన

## - గ్రామ పరిశుభ్రతకు కొత్త అడుగు ప్రజాపాలన కార్యక్రమాలతో గ్రామాభివృద్ధి వేగవంతం



**మొయినాబాద్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య చేతుల మీదుగా సోక్ పిట్ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, వృథా నీటి సమస్యను తగ్గించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌడ్ల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్న మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కమ్యూనిటీ సోక్ పిట్‌ల నిర్మాణం వల్ల గ్రామాల్లో నిల్వ ఉండే మురుగు నీరు నేలలోకి ఇంకిపోతుందని, దీంతో దోమల పెరుగుదల, దుర్వాసనలు మరియు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం తగ్గుతుందని వివరించారు. అలాగే వృథా నీరు భూగర్భ జలాలుగా మారి భూగర్భ జలమట్టం పెరగడానికి కూడా ఈ సోక్ పిట్‌లు దోహదపడతాయని అన్నారు. గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి పారిశుధ్య కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, వార్డ్ సభ్యులు రవీందర్, మల్లేష్, జీవన్ పాల్గొన్నారు. అలాగే నాయకులు శ్రీకాంత్, భాను కుమార్, ప్రవీణ్ గౌడ్, నవీన్, గణేష్, దయాకర్ రెడ్డి, మహేందర్, సంపత్, రమేష్, యాదయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు,

# డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణంకై 150 గజాల భూదానం

## - సర్పంచ్ సమక్షంలో భూదానం చేసిన రామ్ నాథ్ రెడ్డి
## - భూదానం ఎప్పటికీ అత్యంత ప్రశంసనీయం
## - సర్పంచ్ బెల్లీ అశోక్



**యాచారం, మార్చి 10 (ప్రజాజ్యోతి):** భూదానం మహా పుణ్యకార్యమని భూదానం ఎప్పటికీ అత్యంత ప్రశంసనీయమైనదని సర్పంచ్ బెల్లీ అశోక్ చెప్పారు. మాల్ అనుసంధాన గ్రామమైన కిషన్ పల్లిలో డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణం కోసం దెంది రామ్ నాథ్ రెడ్డి.. సర్పంచ్ సమక్షంలో 150 గజాల స్థలాన్ని భూదానం చేశారు. భూమికి సర్పంచ్ భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోరి ప్రజా అవసరాలకు అనుగుణంగా భూదానం చేయడం హర్షించదగిన విషయం అన్నారు. సేవా తత్పరతను చాటేలా సేవా కార్యక్రమాల కోసం భూమిని దానం చేయడం సమాజాభివృద్ధికి దోహద పడడమే అన్నారు. ఇతర అన్ని దానాల కంటే భూదానం చాలా గొప్పదన్నారు. భూదానం చేసిన రామ్నాథ్ రెడ్డి ఔదార్యాన్ని ప్రజలంతా ప్రశంసిస్తూ కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లమ్మ, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ బెల్లి జంగయ్య, కాంగ్రెస్ నాయకులు లిక్కి రాంరెడ్డి, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

## పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయినేని శ్రీలత, చంద్రకాంత్ రావు



**కూకట్ పల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి లో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవం గొల్ల కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని శ్రీలత,-చంద్రకాంత్ రావు గొల్ల కురుమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్నీ స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు రాజులూ యాదవ్, జనరల్ సెక్రటరీ మహేందర్ యాదవ్, కోశాధికారి శేఖర్ యాదవ్, జగదీష్, గండి మల్లేష్ యాదవ్, చైతన్య యాదవ్, గోపి కృష్ణ, సంతోష్ యాదవ్, హుడిగి మహేష్, స్వరూప మల్లమ్మ, లలిత భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి మార్చ్10 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన రాజమోని ప్రవీణ్ గత కొద్ది రోజుల క్రితం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోని హాస్పిటల్ ఖర్చులకు సంబంధించిన బిల్లులను దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం అధ్వర్యంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 38వేల500 రూపాయలు లబ్ధిదారునికి మంజూరు చేయించడం జరిగింది. ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కును హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో నాయకులతో కలిసి లబ్ధిదారునికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందని ప్రజలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోనీ శ్రీశైలం యాదవ్,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,దేవుని పడకల్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రామస్వామి,గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్,తుమ్మల రామస్వామి,జినుకుంట్ల నవీన్,అంబటి వెంకటేష్,కాడమోని యాదయ్య,పద్మ గణేష్,రాజమోని కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లాస్ట్ బస్ స్టాప్ చెత్తతో నిండిపోయింది

## - ప్రయాణికులకు దుర్వాసన -
## - పట్టించుకోని జీహెచ్ఎంసీ, రామ్కీ సిబ్బంది



**బోయిన్‌పల్లి, మార్చి 10. ప్రజా జ్యోతి:** ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలోని లాస్ట్ బస్ స్టాప్ పరిసరాలు చెత్తచెదారంతో నిండిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్ కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు చెత్త నుంచి వస్తున్న దుర్వాసన కారణంగా అక్కడ నిలబడటం కూడా కష్టంగా మారిందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం నుంచి చెత్త నిర్వహణ కోసం రామ్కీ సంస్థకు నెలకు కోట్ల రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, రామ్కీ సిబ్బంది ఈ సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు. లాస్ట్ బస్ స్టాప్ వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

# పేకాట స్థావరంపై దాడి 10 మంది అరెస్ట్

**తలకొండపల్లి మార్చ్10 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి లోని చంద్రధన గ్రామ శివార్లలో సోమవారం రాత్రి పేకాట ఆడు తుండగా పోలిసుల ు,ఎస్ఓటి అ ధికారులు దాడులు నిర్వ హించా రు. పేకాట స్థావరంపై దాడి అనంత రం 10 మందిని అదుపులోకి తీసుకున్న ఘటన తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ కె. శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... చంద్రదన గ్రామ శివారు పొలంలో సోమవారం సాయంత్రం రాత్రి పేకాట ఆడుతున్న గ్యాంగ్ పై పోలీసులు దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న వారిని పట్టుకొని వారి వద్ద నుండి లక్ష రూపాయలు నగదు,రెండు కార్లు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చేవెళ్ల ఆర్డీవోకు సన్మానం -- అండర్ పాస్ కోసం వినతి



**చేవెళ్ల మార్చి 10 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన ఆర్డీవో కే. పార్థసింహారెడ్డిని నాంచేరి సర్పంచ్ అశోక్ గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాంచేరి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ గేటు వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. నాంచేరి గ్రామపంచాయతీ పరిధిలో రహదారి దాటేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోటూరి జయశంకర్ గౌడ్ కొత్తపల్లి సాయిరాం గౌడ్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం

### - దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపల్ అధ్యాపకులు



**చేవెళ్ల, మార్చి 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమం కొనసాగుతోంది. ఎ.జి. కార్యాలయ ఉద్యోగుల చారిటీ ట్రస్ట్ ఉదారంగా విరాళం అందించడంతో ఏప్రిల్ నెల వరకు విద్యార్థులకు భోజనం అందేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కళాశాలలో హాజరు కూడా పెరుగుతోందని యాజమాన్యం తెలిపింది. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో ప్రతిరోజూ సుమారు 40 నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. కార్యక్రమానికి సహకారం అందించిన చారిటీ ట్రస్ట్ సభ్యులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే కార్యక్రమానికి మార్గదర్శనం చేస్తున్న ప్రిన్సిపాల్ డా. సి. కాంచన లతతో పాటు భోజన పంపిణీలో పాల్గొంటున్న బోధనా, బోధనేతర సిబ్బందిని అభినందించారు.

## మేడ్చల్ సర్కిల్‌లో ముస్లిం సోదరులకు రంజాన్ కానుకల పంపిణీ

### ఆర్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు



**మేడ్చల్, మార్చి 10 (ప్రజాజ్యోతి):** ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ను మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అభినందించారు. రంజాన్ పండగ రానున్న నేపథ్యంలో మేడ్చల్ డివిజన్లోని ముస్లింలకు రంజాన్ కానుకలను అందజేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రామన్న గారి రాఘవేందర్ తో కలిసి పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు రంజాన్ కానుకగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్ డివిజన్లో సుమారు 1000 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పేద అలాగే అవసరమైన ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో మంచి కార్యక్రమమని తెలిపారు. అలాగే డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యల పరిష్కారంకై ఎమ్మెల్యేకు వినతి

**తలకొండపల్లి మార్చ్10 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ మంగళవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గట్టుఇప్పలపల్లి పిఎచ్‌సిలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంబించారు. అనంతరం గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ గ్రామంలోని ప్రాథమిక ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాలు కల్పించాలని అధునాతన పరికరాలను కేటాయించాలని గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆసుపత్రికి 17గ్రామాల ప్రజలు ఇక్కడే ఆదారపడి ప్రథమ చికిత్స కోసం గట్టుఇప్పలపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకే వస్తారని సూచించారు. మారుతున్న వాతావరణం తీరులో అనేక విష వ్యాధులు సంభవిస్తున్నాయని వాటిని చేదించేందుకు అధునాతమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఎమ్మెల్యేను కోరారు. అలాగే గ్రామంలో ఉన్న పలు సమస్యలపై సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్



ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అనిత విజయ్, నాయకులు దేవిడ్, రేణురెడ్డి, సాయిరాం గ్రామ వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, యువకులు తదితరులున్నారు.

## మహిళల భద్రత, సాధికారతతోనే సమాజ అభివృద్ధి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచన లత



**చెవేళ్ల మార్చి 10 (ప్రజా జ్యోతి):** మహిళల భద్రత, సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా భద్రతపై కళాశాల విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కవిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలపై జరిగే వేధింపులు, దుర్వినియోగం, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చట్టపరమైన హక్కులపై విద్యార్థులకు వివరించారు. సెల్ కన్వీనర్ శ్రీమతి ఎ. కవిత మాట్లాడుతూ.. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై ధైర్యంగా స్పందిస్తూ తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచన లత మాట్లాడుతూ.. మహిళల భద్రత, సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు పాల్గొని విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపి స్వీయ రక్షణ, సమస్యలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

### - విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన కాంగ్రెస్ నాయకుడు గన్నేపాగ నర్సింగ్ రావు

**మొయినాబాద్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలం చిన్నామంగళారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల్ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గన్నేపాగ నర్సింగ్ రావు విద్యే మనిషి జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని అన్నారు. చదువుతోనే ప్రతి రంగంలో అవకాశాలు లభిస్తాయని, కష్టపడి చదివితే భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. పరీక్షలను ధైర్యంగా రాసి మంచి ఫలితాలు



సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మి బాలయ్య తనయుడు తలారి నరేష్, ఉప సర్పంచ్ అవిషిపేట ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు బట్టు మల్లేష్, కొంగళ్ళ విజయ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగులపల్లి రాములు, టీఆర్ఎస్ అధ్యక్షులు నడిమింటి రాములు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు చైర్మన్ శంకరయ్య, బొర్ర శంకర్, ప్రొద్దుటూరు బిక్షపతి, వడ్డే కృష్ణ, నాగులపల్లి సత్యనారాయణ, గన్నేపాగ ప్రవీణ్, ముట్టుపురి వెంకటేష్, గన్నేపాగ ప్రసాద్, నాగులపల్లి హరిశంకర్, మొండి ఆనందం, మంగలి ప్రభు, నడిమింటి రత్నం, ఫయాస్ తదితరులు హాజరయ్యారు. గ్రామ వార్డు సభ్యులు, విద్య కమిటీ చైర్మన్ నడిమింటి వీణ, గ్రామ సెక్రటరీ శ్రీలత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్లు వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

### డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఎలిమినేటి నరసింహారెడ్డి

### సానుకూలంగా స్పందించిన డిసి సత్యనారాయణ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి10(ప్రజాజ్యోతి)** సాగర్ హైవే నుండి తొర్రూరు గ్రామం వరకు బ్రాహ్మణపల్లి జెడ్ పి రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉందని, ఈ మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనాలపై రాకపోకలు కొనసాగించే ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి మంగళవారం జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ని ఆయన కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కారం కోసం వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మునగనూరులోని పలు కాలనీలలో గత పది సంవత్సరాలుగా నివసిస్తున్న కాలనీవాసులకు సరైన రోడ్డు సౌకర్యం లేదని, వీధి దీపాలు సైతం లేకపోవడంతో ఏ వైపు నుండి పాములు తేళ్లు వంటి విష జంతువులు కాటు వేస్తాయని భయాన్ని గుప్పిట్లో దాచుకొని ఉంటున్నారని, చీకటి పడితే చాలు ఇంటి నుండి బయటకి వెళ్లడానికి జంకుతున్నారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతూ రోడ్ల ఏర్పాటు, వీధి



దీపాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇవ్వడం జరిగిందని బిజెపి యువ నాయకులు ఎలిమినేటి నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేష్ నందగిరి, గుండా కృష్ణ, యాటలి శేఖర్ రెడ్డి, ఎలిమినేటి భరత్ రెడ్డి, అనిల్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “మీ ఓటు -- మీ హక్కు. దానిని నిర్లక్ష్యం చేయకండి”

### - ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ వివరాలు ధృవీకరించుకోవాలి

**పరిగి, మార్చి 10 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అవసరమైన వివరాలను వెంటనే ధృవీకరించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వికారాబాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు 54--పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అధికారుల సమాచారం ప్రకారం 2002 ఓటర్ జాబితా అలాగే 2025 ఎస్ఎస్ఆర్ జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్లు తమ వివరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం అందుబాటులో ఉంచిన పీడీఎఫ్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి 2002 ఓటర్ జాబితాలో తమ పేరు, తండ్రి పేరు వంటి వివరాలను పరిశీలించాలి. ఒకవేళ 2002 జాబితాలో పేరు ఉన్నట్లయితే అందులోని క్రమ సంఖ్య తీసుకుని తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఒ)ను సంప్రదించి మ్యాపింగ్ అలాగే యాడ్ ప్రోజెని ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో ఓటర్ జాబితాలో పేరు తొలగించబడే ప్రమాదం ఉండవచ్చని అధికారులు హెచ్చరించారు. కావున ప్రతి ఓటరు వెంటనే స్పందించి తమ ఓటు హక్కును పదిలం చేసుకోవాలని కోరారు. ఓటర్లుతమవివరాలను https://voters.eci.gov.in/searchInSIR/S2UA4DPDF-JK4QWODSE ఈ లింక్ ద్వారా కూడా ధృవీకరించుకోవచ్చని అధికారులు తెలిపారు. “మీ ఓటు -- మీ హక్కు. దానిని నిర్లక్ష్యం చేయకండి” అని సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహశీల్దార్ కార్యాలయం, పరిగి అధికారులు తెలిపారు.

# మా వార్డుకు నిదులివ్వండి

### -ఎమ్మెల్యేను కలిసిన బిజెపి కౌన్సిలర్లు

### -సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మార్చ్ 10 ప్రజా జ్యోతి :-** మా వార్డు అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని తాండూర్ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు నాగారం మల్లేశం, అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డిలు ఎమ్మెల్యే ను కోరారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. సోమవారం రోజు తాండూర్ మున్సిపల్ తొలి సాధారణ సమయంలో బిజెపి కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి కౌన్సిల్ సమావేశంలోనే ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అందరూ కౌన్సిలర్లు



ఆమోదించారు. దీంతో వార్డుల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా మా వార్డుల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లు బిజెపి కౌన్సిలర్లు చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని తొలిసారిగా కలిశామని తాడూరు శాసనసభ్యులుగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం ముందుకు వెళుతున్న సందర్భంగా బిజెపి కౌన్సిలర్లు అందరి తరపున సన్మానించడం జరిగిందని గుర్తు చేశారు.

# చిరు వ్యాపారులను రోడ్లపాలు చేసిన ప్రభుత్వం

### - ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్బి గుల్షన్



**కొడంగల్ మార్చ్ 10 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ పట్టణంలో ఫుట్ పాత్ లపై, తోపుడు బండ్లపై చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో వారికి జీవనాధారం లేకుండా కుటుంబాలను రోడ్ల పాలు చేసిందని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. మంగళవారం కొడంగల్ లో చిరు వ్యాపారులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 8 నెలల క్రితం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు ప్రత్యమ్నాయం చూపించకుండా మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల దుకాణాలు తొలగించడం జరిగిందన్నారు. చిరు వ్యాపారంతో వారి కుటుంబాలకు పోషించుకుంటున్న వారిని ఇబ్బంది పెట్టడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయన్నారు. వారిని బలవంతంగా తొలగించకుండా, వ్యాపారం చేసుకోవడానికి వేరే ప్రత్యామ్నాయ స్థలాన్ని (ఎవఅఽఆఅస్త్న శీఅవం) చూపించడం మున్సిపల్ అధికారుల బాధ్యత అన్నారు. కాని స్థానిక మున్సిపల్ కమిషనర్ తాను చెప్పిందే వేదంగా ఇష్టా రాజ్యాంగ వ్యవహారిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా చిరు వ్యాపారులకు బస్టాండ్ ముందు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చిరు వ్యాపారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇదీలా ఉండగా తాజాగా పన్నుల పేరుతో అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని. అభివృద్ధి పేరుతో మున్సిపాలిటీలోని వార్డుల్లో రోడ్ల ను ఇష్టా రాజ్యాంగ తవ్వి వదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో అభివృద్ధి శూన్యమని, డ్రైనేజి పనులు అసంపూర్తిగా వదిలేసి రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణం చేపట్టడం సరైంది కాదన్నారు. కొడంగల్ అంబెడ్కర్ చౌరస్తా విస్తరణ కాగితాలకే పరిమితం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్ హుస్సేన్, సయ్యద్ మహమూద్, ఎండీ. కబీర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ. షారుక్, ఎండీ.సలీం, ఎండీ. రఫీ, మణెమ్మ, మొహమ్మద్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జెకే ఎం ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

### బిజెపి గ్రామ అధ్యక్షులునీలి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ ఏం కు చెక్కు అందజేత

### సర్పంచ్ అరుణ బిచ్చయ్య సహాయ సహకారాలు

**మోమిన్ పేట్ మార్చి 10 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు జెకే ఎంఆర్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా చెక్కును అందించడం జరిగింది. మొరంగపల్లి బీజేపీ గ్రామ అధ్యక్షులు నీలి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ చెక్కు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అరుణ బిచ్చయ్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల లక్ష్మయ్య, బంతి మల్లేశం, ప్రతాపరెడ్డి, మాచగొని లక్ష్మయ్య, లక్ష్మణ్, మల్ రెడ్డి, సున్నపు దర్శన్, రఘుపతి రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.



# జుంటుపల్లి పంచాయతీ భవనానికి స్లాబు పనులు పూర్తి

### -జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి గౌడ్



**యాలాల :(మార్చ్ 10) ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన పంచాయతీ భవనానికి స్లాబు పనులు పూర్తయ్యాయని గ్రామ సర్పంచ్ తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే కృషి వల్లే భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్లాబు పనులు పూర్తికాగా మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ సీనియర్ నాయకులు ఆశప్ప, రవి గౌడ్ పృథ్వీరాజ్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విశారదన్ మహారాజు అరెస్టు...

### ఆగ్రహంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ

### వెంటనే విడుదల చేయాలని డిమాండ్ -

### - లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన హెచ్చరిక





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి10(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ మల్లికార్జున్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజు ని పోలీసులు అరెస్ట్ చేసి ఎక్కడికి తరలించారో సమాచారం ఇవ్వకపోవడం పట్ల జేఏసీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో కలిసి శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం సందర్భంగా డాక్టర్ విశారదన్ మహారాజును అరెస్ట్ చేసి తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. శాంతియుత నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేయడం ప్రజాస్వామ్య స్వేచ్ఛలను అణచివేయడమేనని విమర్శించారు. డాక్టర్ విశారదన్ మహారాజు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో వెంటనే వెల్లడించి విడుదల చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. లేదంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది.

# మార్కెట్ కమిటీ ని అభివృద్ధి చేద్దాం

### -ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి



**బషీరాబాద్ మార్చ్ 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ కు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు పంటలకు కొనుగోలు ప్రక్రియ పారదర్శంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ మార్కెట్ కమిటీ సెక్రెటరీ సుబ్బమ్మ మార్కెట్ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, సత్యం, మునీర్, అనూప్, పెంటప్ప, నరేష్, వడ్డే హనుమంతు, వనమాల తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో, విపత్తుల్లో సురక్షితంగా ఉండేందుకు తెలిపేదే మాకు డ్రిల్

## - శ్రీమతి ఎన్,జి వైదేహి. డి సి ఐ ఓ.

**మోమిన్పేట. మార్చి 10 (ప్రజా జ్యోతి )** అత్యవసర పరిస్థితుల్లో విపత్తులు శత్రు దాడులు, జరిగినప్పుడు ఎలా సురక్షితంగా ఉండాలో తెలిపే ఒక కల్పిత శిక్షణా కార్యక్రమం అని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీమతి ఎంజి వైదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బూరుగుపల్లి సమీపంలో గల మెగా గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హెచ్చరిక సైరన్ మోగినప్పుడు భయాందోళనకు గురికాకుండా వెంటనే సురక్షితమైన పటిష్టమైన భవనాల్లోకి వెళ్లాలన్నారు. అలాగే సురక్షిత ప్రదేశం కిటికీలు లేని భూగర్భ గదులు భవనం మధ్యలో ఉండే గదులను ఆశ్రయించాలన్నారు. అగ్నిమాపక చర్యలు ఫైర్ ఫైటింగ్ తరలింపు ఆపరేషన్ల పనితీరును అంచనా వేయాలన్నారు. సివిల్స్ డిఫెన్స్ అత్యవసర సేవలను ఆక్టివేట్ చేయడం క్లిష్ట సమయాల్లో సహాయక చర్యలను చేపట్ట లన్నారు. అలాగే సమీపంలోని అగ్నిమాపక సిబ్బందితో, పోలీసు సిబ్బందికి, ఆసుపత్రి సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ నితిన్ కుమార్ మోమిన్పేటసిఐ, జి వెంకట్,ఎస్సై దావీద్ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐ రాఘవేంద్ర, డిస్టిక్






ఫైర్ ఆఫీసర్ పూర్ణచంద్ర, వికారాబాద్ ఫైర్ ఆఫీసర్ ధనుంజయ స్వామి, పైప్లైన్ జిఎం సత్య, మెగా గ్యాస్ జి ఏ తరుణ్ సాయి, వంశీకృష్ణ, మెగా గ్యాస్ ఇన్చార్జి సాయి కృష్ణ, ఇంజనీర్ చక్రవర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ లో దోమల నియంత్రణకు చర్యలు

## -పారిశుద్ధ్య వ్యవస్థపై అందరు సహకరించాలి
## -గ్రామ సర్పంచు వడ్డే చెన్నప్ప

**తాండూరు మార్చ్ 10 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలో దోమల బెడదను తగ్గించడానికి గ్రామ సర్పంచ్ వడ్డే చెన్నప్ప ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వార్డులను పరిశీలించిన ఆయన మురుగునీటి కాలువల తో పాటు దోమలు స్థావరాలుగా ఏర్పరచుకున్న ప్రాంతాలలో దోమలను నియంత్రించే మందులు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య వ్యవస్థ పై అందరూ సహకారం ఉండాలని కోరారు. ఇండ్లలో మిగిలిపోయిన అన్నం, కూరగాయలు మురుగునీటి కాలువలో వేయడంతో దోమలు పెరిగిపోతాయని చెప్పారు. దాంతో ప్రజల ఆరోగ్యాలు కూడ దెబ్బతిని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని



హెచ్చరించారు. అందరి సహకారంతోనే దోమలను నియంత్రించడం వార్డులను పరిశుభ్రంగా ఉంచగలుగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శామప్ప,తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయొద్దు

## -అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## -ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం చేయద్దు
## - తాండూరు ఎమ్మెల్యే బీఎంర్



**తాండూరు మార్చ్ 10 ప్రజా జ్యోతి :-** తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. మంగళవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేయడంతో పాటు సకాలంలో బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దశల ప్రకారం ఈ మేరకు ఉన్నాయి. అదేవిదంగా గ్రౌండింగ్ కానీ లిస్ట్ తయారు చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టానున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులను అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని హౌసింగ్ ఏఈ, ఎంపీడీవో లను ఆదేశించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనిత, ఎంపీడీవో లు, ఎమ్మార్వో లు, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



# మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి

## - కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 10(ప్రజా జ్యోతి):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ--మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని "లాభం కోసం ఇవ్వండి" అనే థీమ్తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల అభివృద్ధితోనే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ఆడపిల్లలు, మగపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు విద్యతో అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు వెళ్తున్నారని, ముఖ్యంగా క్రీడలు, పరిపాలన వంటి రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అభినందించారు. మహిళల కోసం పోషన్ అభియాన్, మహిళా శక్తి వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పాఠశాలల వరకు మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముందు కలెక్టరేట్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. కంటి, గుండె, చర్మ వ్యాధుల నిపుణులతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు తెలుసుకుని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ సమాన అవకాశాలు కలిగిన సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. నేటి మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులను, క్రీడల్లో విజయం సాధించిన ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా వైద్యాధికారి స్వర్ణ కుమారి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, డిపిఆర్ఓ చెన్నమ్మ, మెప్మా పీడీ రవికుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి సత్తార్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అర్త సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

